కీలక దశకు 'మెట్రో' రోడ్ విస్తరణ పనులు

- తర్వలో పాతనగరం రైట్ అఫ్ వే : హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైల్ పాతనగరం కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి అవసరమైన రైట్ అఫ్ వే లభించే కీలక దశకు చేరుకున్నాయని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్(హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. మొత్తం 7.5 కిలోమీటర్ల ఈ కారిడార్‌లో ప్రభావిత ఆస్తుల స్వాధీనం, వాటి కూల్చివేతలు రోడ్డు విస్తరణ పనులు రైట్ ఆఫ్ వేకు సరిపడే దశకు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు విస్తరణ పనులు శరవేగంగా చేస్తున్నామని, వీలైనంత త్వరగా పాత నగరం ప్రజల చిరకాల స్వప్నమైన మెట్రో రైల్ పట్టాలెక్కించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని చెప్పారు. మెట్రో ప్రభావిత ఆస్తుల సంఖ్య 1100గా అంచనా వేసినప్పటికీ, ఇంజినీరింగ్ పరిష్కారాలను అమలు చేయడం వల్ల వాటి సంఖ్య ఇప్పుడు 886కి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే దాదాపు 550 పైగా ఆస్తుల కూల్చివేతలు పూర్తవుతున్నాయని, మిగతా ఆస్తులనూ విస్తరణకు అనువుగా కూల్చివేసే పనులు జరుగుతున్నట్టు చెప్పారు. బాధిత యజమానులకు ఇప్పటి వరకు రూ.433 కోట్ల నష్టపరిహారం చెల్లించామని అన్నారు. మెట్రో స్తంభాలు, స్టేషన్ల నిర్మాణానికి సంబంధించిన సన్నాహక పనులు ముమ్మరంగా జరుగుతున్నట్టు తెలిపారు. ప్రధానంగా అవసరమైన డీజీపీఎస్ సర్వే, భూగర్భంలో వివిధ యుటిలిటీలు, భూ సామర్థ్యం, మట్టి పరీక్షలు, అలైన్‌మెంట్ వెంబడి ఉన్న సున్నితమైన కట్టడాల పరిరక్షణ.. ఈ నాలుగు అంశాలపై ఇప్పుడు దృష్టి పెట్టామని, వీటన్నింటితో ప్రాజెక్టు నిర్మాణం సజావుగా జరిగేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. మెట్రో పనులు ఎటువంటి ఒడిదొడుకులు లేకుండా నిరంతరాయంగా జరిగేందుకు ముందస్తు సాంకేతికపరమైన అన్ని చర్యలను చేపట్టామని, ఈ కీలక దశ దాటిన వెంటనే మెట్రో రైల్ నిర్మాణాలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు.

ముంబయిలో భారీ అగ్నిప్రమాదం

- ఒకరి మృతి, 19 మందికి గాయాలు

ముంబయి : దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా, మరో 19 మంది గాయపడ్డారు. దహిసర్ ప్రాంతంలోని ఒక బిల్డింగ్‌లో ఆదివారం మధ్యాహ్నం ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలిసిన వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది 36 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. దహిసర్ తూర్పు ప్రాంతంలోని ఒక భవంతిలో ఏడో అంతస్థులో మధ్యాహ్నం 4:30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఏడు ఫైరింజన్లతో అక్కడికి చేరుకున్నారు. దాదాపు గంటన్నరకు పైగా శ్రమించి మంటల్ని ఆర్పేశారు. ఈ ప్రమాదం నుంచి 36 మందిని నిచ్చెన సాయంతో కాపాడారు. వీళ్లలో గాయపడిన 19 మందిని సమీపంలోని నార్తర్న్ కేర్ హాస్పిటల్‌లో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వాళ్లలో నాలుగేళ్ల బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెప్పారు.ఏడో అంతస్థులోని విద్యుత్ వైర్లు దెబ్బతినడం.. లేదా సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రారంభమైన మంటలు క్రమంగా మంటలు ఎలక్రిక్ వలయం నుంచి పై అంతస్థులకు వ్యాపించాయని ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు తెలిపారు.

బీహార్‌లో బీజేపీకి వ్యతిరేక పవనాలు

- సుదర్శన్‌రెడ్డికి ఓటు వేయకపోతే.. బీఆర్ఎస్ బీజేపీకి మధ్య అవగాహన ఉన్నట్టే.. : విలేకర్ల సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీహార్‌లో బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శి ఈటీ నర్సింహతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీహార్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే తొమ్మిదేండ్ల తర్వాత కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబులను తగ్గించిందని చెప్పారు. జీఎస్టీ కౌన్సిల్‌ను సంస్కరించాలని డిమాండ్ చేశారు.ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు వేయకపోతే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అవగాహన ఉందని అనుకునే పరిస్థితి వస్తుందన్నారు. వివిధ రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలకు బీజేపీ ఒక భస్మాసూర హస్తంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అంశంలో కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను దర్యాప్తు సంస్థలు సుమోటోగా స్వీకరించి, విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎప్పుడైతే బీజేపీ పంచన చేరిందో ఆ పార్టీ కొంప కొల్లేరయిందని చెప్పారు. చివరకు కవిత బయటికి వచ్చి రాజకీయ పార్టీ పెట్టుకునే పరిస్థితికి వచ్చిందని గుర్తు చేశారు. ఈ నెల 21 నుంచి 25 వరకు పంజాబ్‌లో సీపీఐ జాతీయ మహాసభలు జరుగనున్నాయనీ, ఈ సభలో జాతీయ రాజకీయ, ఇతర పలు అంశాలపై చర్చించనున్నట్టు వివరించారు.

కూనంనేని మాట్లాడుతూ గత ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు వ్యక్తి అని వెంకయ్యనాయుడుకు మద్దతిచ్చిన బీఆర్ఎస్ ప్రస్తుత ఎన్నికల్లో కూడా తెలుగువ్యక్తి, తెలంగాణ బిడ్డ, జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఓటు వేస్తారా?, లేదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రజలు గర్వించదగ్గ నాయకుడు రావి నారాయణ రెడ్డి

ప్రజలు గర్వించదగ్గ నాయకుడు రావి నారాయణ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ సీపీఐ కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావినారాయణ రెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా మఖ్దూం భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నిజాం రాచరికానికీ, భూస్వాముల పీడనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఆంధ్ర మహాసభలో చేరారని చెప్పారు. ఆంధ్ర మహాసభకు రెండుసార్లు అధ్యక్షునిగా ఎన్నికైన రావి నారాయణ రెడ్డి దొరల భూస్వాముల ఎదిరించాలంటే సాయుధ పోరాటమే పరిష్కారమని మఖ్దూం,బద్దం ఎల్లారెడ్డి లతో కలిసి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని చెప్పారు. వేలాది గ్రామాలను విముక్తి చేసి లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచారన్నారు. కార్యక్రమంలో ఈటీ నర్సింహ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ పురస్కారానికి నెల్లుట్ల రమాదేవి ఎంపిక

- రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరిట రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా సాహితీ పురస్కారాన్ని ఇస్తున్నది. ప్రజాకవి అందెశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ 2025 సంవత్సరానికిగానూ ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, కాలమిస్ట్ నెల్లుట్ల రమాదేవిని ఎంపిక చేసింది. ఈ నెల 9న రవీంద్రభారతిలో నిర్వహించే కాళోజీ జయంతి సందర్భంగా రమాదేవికి ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఇతర అధికార, అనధికార ప్రముఖులు పాల్గొంటారు.

VINTAGE COFFEE AND BEVERAGES LIMITED

Regd Off: 202, Oxford Plaza, 9-1-129/1, SD Road, Secunderabad - 500003, Telangana
CIN: L15100TG1980PLC161210

వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు సంబంధించి కంపెనీ యొక్క ఆ.సం.2024-25 కొరకు **45వ సర్వసభ్య సమావేశం (ఏజిఎం)** సోమవారం, 29 సెప్టెంబర్, 2025 మ.03.45 గం.లకు వీడియో కాన్ఫరెన్సింగ్ మరియు ఇతర ఆడియో విజువల్ మీన్స్ (వీసి) ద్వారా నిర్వహించబడు తుంది.
2. తేది.అక్టోబర్ 3, 2024 నాటి సెబీసర్యులర్ నెం.SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/ 2024/133, తేది.అక్టోబర్ 7, 2023 నాటి సర్యులర్ నెం.SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167, తేది.జనవరి 15, 2021 నాటి సర్యులర్ నెం.SEBI/HO/CFD/C MD2/CIR/P/2021/11 మరియు తేది.మే 12, 2020నాటి సర్యులర్ నెం.SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79. తో చదవగల తేది.11 నవంబర్, 2024నాటి సెబీ మాస్టర్ సర్యులర్ నెం.SEBI/HO/CFD/PoD2/ CIR/P/ 0155 తో పాటుగా సంబంధిత తేది.సెప్టెంబర్ 25, 2023నాటి సర్యులర్ నం.9/2023, తేదిమే 5, 2020 నాటి సర్యులర్ నం.20/2020, తేది.ఏప్రిల్ 13, 2020 నాటి సర్యులర్ నెం.17/2020 &ఏప్రిల్ 8, 2020 నాటి సర్యులర్ నం.14/2020తో చదవగల తేది.19 సెప్టెంబర్, 2024నాటి ఇటివలే ఎంసిఏ జనరల్ సర్యులర్ నెం.9/2024తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని వర్తించు నియమాలను అనుసరించి వీసి/ఓఎవిఎం ద్వారా ఇజిఎం నిర్వహించబడును. ఏజిఎం కొరకు సభ్యుల భౌతిక హాజరు అవసరం లేదు.
3. పై పేర్కొన్న సర్యులర్లను అనుసరించి, కంపెనీ, రిజిస్ట్రార్ & షేర్‌ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తోవారి ఇ-మెయిల్ ఐడిలను నమోదుచేసిన వాటాదారులందరికీ ఏజిఎం నోటీసును ఎలక్ట్రానిక్ కాపీలు పంపబడినవి మరియు ప్రక్రియ **06.09.2025**న పూర్తి అయినది. కావున, ఏజిఎంనోటీసు ఫిజికల్ కాపీడిస్పాచ్ చేయబడలేదు. ఈపత్రాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ నందు అందుబాటు లో ఉన్నాయి మరియు స్టాక్ ఎక్స్ఛేంజిలవెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాలో వరసుగా www.bseindia.com మరియు www.nseindia.com నుండి కూడా పొందవచ్చును.
4) ఎన్ఎస్‌డిఎల్ ఇ-ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా వీసి/ఓఎవిఎంచే ఏజిఎం హాజరుకు వసతి వాటాదారులకు కల్పించబడును. వాటాదారులు దానిని రిమోట్ ఇ-ఓటింగ్ క్రెడెన్షియల్ ఉపయోగించుచే https://www.evoting.nsdl. com/undershareholders/ వద్ద పొందవచ్చును. వీసి/ఓఎవిఎం కొరకు లింక్ వాటాదారుల సభ్యుల లాగిన్‌లో అందుబాటులో ఉంటుంది, ఇక్కడ కంపెనీ యొక్క ఇవిఎస్ఎన్ ప్రదర్శించబడుతుంది.
5) సమయానుసారం సవరించిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ ఆడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల చట్టంలోని సెక్షన్ 108 నియమాలను అనుసరించి, కంపెనీ యొక్క వాటాదారులకు ఇ-ఓటింగ్ వసతిని కల్పించుటకు నేషనల్ సర్వీసెస్ డిపాజిటరీ (ఇండియా)లిమిటెడ్ సేవలను కంపెనీ నియమించింది. కటాఫ్ తేది అనగా **22.09.2025** నాటికి డిమేటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగిన సభ్యులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ఆఫ్ ఎన్ఎస్‌డిఎల్ (రిమోట్ ఇ-ఓటింగ్) ద్వారా ఏజిఎం నోటీసులో పేర్కొన్న ప్రత్యేక వ్యాపార నిర్వహణకు ఎలక్ట్రానికల్లీ వాటే ఓటును ఉపయోగించుకోవచ్చు.
6) సభ్యులకు తెలియజేయునది ఏమనగా:
ఎ) ఇజిఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపారం నిర్వహించబడున్ను
బి) రిమోట్ ఇ-ఓటింగ్ 25.09.2025న (ఉ.9.00గం.లు ఐఎస్టికి) ప్రారంభమగును మరియు 28.09.2025న (సా.5.00గం.లకు ఐఎస్టికి) ముగియును. రిమోట్ ఇ-ఓటింగ్‌కు 28.09.2025న (సా.5.00గం.లకు ఐఎస్టికి) తరువాత అనుమతి ఉండదు. ఒక్కసారి సభ్యుడు తీర్మానంపై ఓటును వినియోగిస్తే, ఆ తరువాత దానిని మార్చుటకు అనుమతి ఉండదు.
సి) కంపెనీ యొక్క వాటాలను కొనుగోలుచేసిన మరియు నోటీసు పంపించిన తరువాత కంపెనీ సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేది నాటికివాటాలుగల సభ్యులు, కంపెనీ ఆర్డీఏలనగా **పూర్వ షేరిజిస్ట్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** వద్ద అభ్యర్థన పంపించుట ద్వారా లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అతను/ఆమె రిమోట్ ఇ-ఓటింగ్ ఎన్ఎస్‌డిఎల్‌తో ఇదివరకే రిజిస్టర్‌చేసిన అతను/ఆమె ఓటును వినియోగించుటకు ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చు.
డి) ఏజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యులు ఏజిఎం కూడాను హాజరు కావచ్చును కానీ మళ్లిని వారి ఓటుకు అనుమతి ఉండదు.
ఇ) సంబంధిత డిపీలతో వారి వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేయని సభ్యులను వారు వీసి ద్వారా ఏజిఎంలో పాల్గొనుటకు సూచనలు మరియు రిమోట్ ఇ-ఓటింగ్‌కు సూచనలు, ఏజిఎం నోటీసు కాపీలను స్వీకరించుటకు కంపెనీ యొక్క ఆర్డీఏతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను అప్‌చేసు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం.
ఎఫ్) ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని ప్రశ్నలు లేదా సమస్యల విషయంలో, మీరు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు హెల్ప్ సెక్షన్ క్రింద https://www.evoting.nsdl.com వద్ద లభించు ఇ-ఓటింగ్ మ్యానువల్స్‌ను రిఫర్ చేసుకోవచ్చును లేదా evoting@nsdl.co.in కు ఇమెయిల్ చేయండి లేదా 18001020990 & 1800 224430 పై కాల్ చేయండి లేదా సంప్రదించండి: శ్రీ.ఆకాష్ జైన్, కంపెనీ సెక్రటరీ, 202, ఆక్స్‌ఫర్డ్ ప్లాజా, 9-1-129/1, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ, ఇమెయిల్ ఐడి: cs@vinatagecoffee.in
జి) న్యాయమైన మరియు పారదర్శక విధానంలో ఇజిఎం వద్ద ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్‌ను పర్యవేక్షించుటకు స్క్రూటినైజర్‌గా మెసర్స్ వివేక్ సూరన &అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్‌ను కంపెనీ యొక్క బోర్డుఆఫ్ డైరెక్టర్ల నియమించారు. స్క్రూటినైజర్ రిపోర్టుతోసహా ప్రకటించిన ఫలితాలు స్టాక్ ఎక్చేంజీలకు తెలియజేయబడును మరియు ఇజిఎం ముగింపు నుండి 48 గంటల్లోపు కంపెనీ వెబ్‌సైట్: www.vcbl.coffee నందు కూడా డిస్‌ప్లే చేయబడును.

For Vintage Coffee and Beverages Limited
సం/-
బాలకృష్ణ తాటి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN: 02181095
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 06-09-2025

Premier Explosives Ltd

Regd. Office: PREMIER HOUSE, 11 Ishaq Colony, Near AOC Centre, Secunderabad, Telangana – 500015. **Phone:** +91-40-66146801 to 03
Fax: +91-40-27843431 **Email:** investors@pelgel.com
Website: www.pelgel.com **CIN:** L24110TG1980PLC002633

45వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రటకన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ లిమిటెడ్ (కంపెనీ) యొక్క **45వ వార్షిక సర్వసభ్య సమావేశం** (ఏజిఎం) **మంగళవారం, 30 సెప్టెంబర్, 2025 ఉ. 11.00గం.లకు (ఐఎస్టి)** వీడియో కాన్ఫెరెన్సింగ్ (వీసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ద్వారా ఏజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడును. కంపెనీల చట్టం, 2013 (చట్టం) యొక్క వర్తించే నిబంధనలు మరియు దాని కింద రూపొందించిన నిబంధనలకు అనుగుణంగా పంపిణీ చేయబడుతోంది, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) జారీచేసిన తేది.సెప్టెంబర్ 19, 2024నాటి జనరల్ సర్యులర్ నెం.09/2024 మరియు సెక్యూరిటీస్‌అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జారీచేసిన తేది.అక్టోబర్ 03, 2024 నాటి సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఓడి/2/పి/సిఐఆర్/2024/133 (ఇకపై సమిష్టిగా "సర్యులర్లు" అని పిలుస్తారు) మరియు ఈ విషయంలో జారీ చేసిన ఇతర వర్తించే సర్యులర్లను అనుసరించి నిర్వహించబడును., వీసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనే సభ్యులను చట్టంలోని సెక్షన్103 కింద కోరంప్రయోజనం కోసం లెక్కించాలి.

సంబంధిత సర్యులర్లను అనుసరించి 45వ ఏజిఎం నోటీసు మరియు ఆ.సంవత్సరం 2024-25 కొరకు వార్షిక రిపోర్టును కంపెనీ/ఆర్డీఏ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపి)తో నమోదుచేసిన ఇమెయిల్ అడ్రస్‌లుగల సభ్యులకు 6 సెప్టెంబర్, 2025న ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పంపబడినవి. సభ్యులు గమనించాల్సిందేమనగా నోటీసు మరియు వార్షిక రిపోర్టు అనునవి కంపెనీ వెబ్‌సైట్: www.pelgel.comపై, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.nseindia.com పై మరియు రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్: కెఫిన్ టెక్నాలొజీస్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్) యొక్క వెబ్‌సైట్: https://evoting. kfintech.com పై కూడా అందుబాటులో ఉంటాయి. ఏదేమైనప్పటికీ, 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక నివేదిక భౌతిక కాపీలను సభ్యుల యొక్క ప్రత్యేక అభ్యర్థనపై ఇవ్వబడును.

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్‌ఆడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014యొక్క రూల్ 20 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్‌డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ , 2015 యొక్క రెగ్యులేషన్ 44తో చదవగలచట్టంలోని సెక్షన్ 108 నియమాలను అనుసరించి, ఏజిఎం వద్ద నిర్వహించబడు వ్యాపారానికి సంబంధించి రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు వసతి కెఫిన్‌టెక్ ద్వారా కంపెనీ ద్వారా కల్పించబడుతున్నది.

ఇందుమూలంగా అందరు సభ్యులకు తెలియజేయునది ఏమనగా:

- **రిమోట్ ఇ-ఓటింగ్ శుక్రవారం, 26 సెప్టెంబర్, 2025న ఉ.09.00గం.లు (ఐఎస్టీకి)** ప్రారంభ మగును మరియు **సోమవారం,29సెప్టెంబర్, 2025న సా.5.00గం.లకు(ఐఎస్టీకి) ముగియును.** ఆ తరువాత కెఫిన్‌టెక్‌చే ఇ-ఓటింగ్ పోర్టల్ డిసబుల్ చేయబడును.
- కటాఫ్ తేది అనగా మంగళవారం, 23 సెప్టెంబర్, 2025నాటికి డిపాజిటరీచే నిర్వహించబడిన సభ్యుల రిజిస్టర్/ బెనిషిషియల్ ఓనర్స్ లిస్ట్‌లో పేరు రికార్డు కాబడిన వ్యక్తి మాత్రమే ఏజిఎం వద్ద ఇ-ఓటింగ్ మరియు ఏజిఎం వద్ద పాల్గొనుటకు లేదా రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని పొందుటకు అధికారం ఉంటుంది. సభ్యుల ఓటింగ్ హక్కులు అనునవి కటాఫ్ తేదినాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటామూలధనంలోని వారిచే నిర్వహించిన ఈక్విటీ వాటాల నిష్పత్తిలో ఉంటాయి.
- ఏజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యులు వీసి/ ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనవచ్చు/ హాజరు కావచ్చుకాని మళ్లీ ఓటును వినియోగించు టకు అనుమతి ఉండదు.
- ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ కొరకు వసతి ఏజిఎం వద్ద కూడా కల్పించబడును. అట్టి సభ్యులు, వీసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంకు హాజరు అవుతున్న మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై వారి ఓటును వినియోగించని వారు మరియు లేదా అలా చేయుట నుండి నిషేధించబడినవారు, ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా ఓటును పొందుటకు అర్హులు.
- తదుపరిగా, ఈ-మెయిల్ అడ్రస్‌లను నమోదుచేసుకోని సభ్యులు, తమవాటాలను డీమెటీరియలైజ్డ్ రూపంలో కలిగి ఉంటే, వారి సంబంధిత డిపిలతో మరియు వాటాలను భౌతిక రూపంలో కలిగి ఉంటే, కంపెనీ/ఆర్‌టిఏతో ఫారమ్ ఐఎస్ఆర్-1 సమర్పించడం ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని అభ్యర్థించారు.

కటాఫ్ తేదినాటికి వాటాలను కలిగియున్న మరియు ఏజిఎం నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క వాటాలను కలిగియున్న ఎవరైన వ్యక్తి వారి ఫొలియో నెం./డిపిఐడి మరియు క్లయింట్ ఐడి నెంబరును పేర్కొంటూ, evoting@kfintech.com వద్ద అభ్యర్థనను పంపించుటచే లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

ఏజిఎం ప్రారంభం యొక్క షెడ్యూలు సమయానికి 15 నిమిషాలకు ముందుగా వీసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో సభ్యులు పాల్గొనవచ్చును మరియు ఏజిఎం సమయంలో https://emeetings.kfintech.com వద్ద కెఫిన్‌టెక్‌చే కల్పించిన వసతి ద్వారా ఏజిఎంలో పాల్గొనవచ్చు.

వీసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనుటకు మరియు ఇ-ఓటింగ్ కొరకు ఏజిఎం నోటీసులో ఇవ్వబడిన వివరణాత్మక విధానం సభ్యులు దయచేసి రిఫర్ చేయగలరు.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవేని విచారణల విషయంలో, సభ్యులు దయచేసి https://evoting.kfintech.com వద్ద లభించు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) రిఫర్ చేయవచ్చును లేదా einward.ris@kfintech.com కు వ్రాయవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం, ఇమెయిల్ అడ్రస్ లేదా బ్యాంక్ ఖాతా వివరాల నమోదు /అప్‌డేట్ లేదా డివిడెండ్‌పై టిడివిస్‌కి సంబంధించిన విషయాలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో, దయచేసి సంప్రదించండి: శ్రీ.వీదా రఘునాథ్, మేనేజర్-కార్పొరేట్ రిజిస్ట్రీ, కెఫిన్ టెక్నాలొజీస్ లిమిటెడ్, సెలెనియం టవర్ బి, ప్లాట్ నెం.31& 32, ఫైనాన్సియల్ జిల్లా, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500032, ఇండియా, ఫోన్: 040-67161606, టోల్ ఫ్రీ నెం: 1800-309-4001, ఇమెయిల్: raghu.veedha@kfintech.com.

సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 42 మరియు అందులో పేర్కొన్న రూల్స్‌తో చదవగల చట్టంలోనిసెక్షన్ 91 నియమాలను అనుసరించి ఏజిఎం మరియు డివిడెండ్ నిమిత్తం **సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు బుధవారం, 24 సెప్టెంబర్, 2025 నుండి మంగళవారం, 30 సెప్టెంబర్, 2025 వరకు (రెండు రోజులతోసహా) మూసియుండును.**

For Premier Explosives Limited
సం/-
టి.వి. చౌదరీ
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00054220
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 06 సెప్టెంబర్, 2025

STEEL EXCHANGE INDIA LIMITED

VIZAG PROFILES GROUP — Simhadri TMT

CIN: L74100TG1999PLC031191
Registered Office: D. No:1-65/K/60, Plot No: 60, 01st Floor, Abhi's Hiranya, Kavuri Hills, Hyderabad, Telangana, 500081
Phone: + 91 40 40033501; Fax: + 91 40 23413267;
E-mail: cs@seil.co.in ; Website: www.seil.co.in

26వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క సభ్యుల 26వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) సోమవారం, 29 సెప్టెంబర్, 2025 మ.12-30 గం.లకు (ఐఎస్‌టి) వీడియో కాన్ఫరెన్స్ ("వీసి")/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("ఓఎవిఎం") 03 సెప్టెంబర్, 2025 తేదీనాటి నోటీసు ప్రకారం ఏజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా నిర్వహించబడును.
2) 26వ ఏజిఎం యొక్క నోటీసు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.seil.co.in వద్ద మరియు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్ అనగా వరుసగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.bseindia.com (BSE) మరియు www.nseindia.com (NSE) వద్ద అందుబాటులో వున్నది. రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సదుపాయమునకు సిడిఎస్‌ఎల్ తో కంపెనీ అవసరమైన ఏర్పాటు చేసినది.
3) కటాఫ్ తేదీ సోమవారం, 22 సెప్టెంబర్, 2025 నాటికి భౌతిక రూపంలో లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలు కల్గివున్న సభ్యులంతా సిడిఎస్‌ఎల్ ద్వారా కల్పించిన రిమోట్ ఇ-ఓటింగ్ వసతి ద్వారా తేది 03 సెప్టెంబర్, 2025 నాటి ఏజిఎం నోటీసులో పేర్కొన్న సాధారణ మరియు ప్రత్యేక వ్యాపారాలపై ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వినియోగించుటకు అర్హులు. సభ్యులకు తెలియజేయునది ఏమనగా i) శనివారం, 6 సెప్